01ATP02_01ATP02.qxd 02-07-2023 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 03 జూలై 2023 పేజీలు : 04

లేపాక్షి హబ్‌కు అన్ "సెటిల్‌మెంట్" భూములు

- పట్టాదారుడా జరభద్రం.. - అపరిష్కృతంలో ఉన్న 1388 సర్వే నెంబర్లు హబ్ పేరున
- దాదాపు 1075.465 ఎకరాలు నమోదు - హబ్ పేరిట నమోదుకు కారణాలేంటి
- అపరిష్కృత పట్టా భూముల్లో లేపాక్షి హబ్ పేరు - రెవెన్యూ అధికారులు ఎవరికి వత్తాసు పలికారు

చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయం

రిజిస్టర్ అయిన పత్రాల్లో వున్న భూమినే లేపాక్షి హబ్ పేరిట నమోదు చేశారని చూపుతున్న రైతు కె.ఆదిమూర్తి

పాత దస్తావేజులో రిజిస్టర్ అయిన భూమినే లేపాక్షి హబ్ పేరున ఎలా నమోదు చేస్తారని ప్రశ్నిస్తున్న రైతు రామకృష్ణారెడ్డి

చిలమత్తూరు, జూలై 2 ప్రభాతవార్త

అన్ సెటిల్‌లో వున్న పూర్వీకుల ఆస్తి సెటిల్ అయింది, మా తాతల కాలం నాటి ఆస్తి వందల సంవత్సరాలుగా సాగులో వున్నామని ధీమాతో వున్నావా ? అయితే పొరపాటే ? మా ఆస్తి పంపకాల్లో అన్యాయం జరిగి కోర్టులో విచారణలో వుంది ఏ రోజైనా నాకే దక్కుతుందని ఆశతో వున్నారా ? ఒక్క క్షణం ఆగు ఇనాళ్లు అన్ సెటిల్‌లో వున్న నీ భూమి మన రెవెన్యూ అధికారుల పుణ్యమా అని సెటిల్ అయిపోయింది. ఇన్ని రోజులుగా కోర్టు చేయలేని పని మీ పెద్దలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగిన చేయలేని పని ఒక్క మ్యాజిక్‌తో చేసేశారు. అయితే సెటిల్ అయింది నీ పేరిట కాదు, వేల ఎకరాల భూములను రైతుల దగ్గర కారుచౌకగా తీసుకుని వేల కోట్లు బ్యాంకుల నుండి కొల్లగొట్టిన ఓ బోగస్ కంపెనీ పేరిట అవును మీరు చదివింది నిజమే..ఒక్కసారి ఆన్‌లైన్‌లోకి వెళ్లి 1-బి ఇన్నాళ్లు అన్‌సెటిల్‌లో వున్న నీ భూమిని చెక్‌చేసుకో..వాస్తవం తెలుసుకో మేలుకో..సామాన్య రైతు తనకు సంబంధించిన పట్టా కలిగి నేటికి పాసుస్తుకాలు లేక 1-బి కోసం కాళ్లు అరిగేలా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి అలసి కొంత మంది రైతులు కార్యాలయం ముందే ఊపిరి వదిలిన సందర్భాలు రాష్ట్రంలో చోటు చేసుకోవడం చూస్తూనే వున్నాం. ఏకంగా చిలమత్తూరు రెవెన్యూ అధికారులు ప్రదర్శించిన తీరు చూస్తే పంచాయతీలోని రైతులందరూ ఊచకోతకు గురయ్యేలాగా బడితపూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

మాట్లాడుతున్న రైతులు, సిపిఐ నాయకుడు ప్రవీణ్

అవును మీరు చదువుతున్నది అక్షరాల నిజమే అక్షరం సాక్షిగా సంబంధిత రైతులకు కనీస సమాచారం లేకుండా ఏకపక్ష దోరణితో డైక్లాట్ పట్టా కలిగి అపరిష్కృతంతో గల భూములనే లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరు నమోదు అయి మీ భూమి వెబ్‌సైట్‌లో గల 1-బిలో రావడంతో రైతులు ఒక్కసారిగా బిత్తరపోయారు. కేవలం చిలమత్తూరు రెవెన్యూ పొలంలోని అపరిస్కృతంలో వున్న 1388 సర్వేనెంబర్ల నందు గల 1075.465 ఎకరాలను లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరున రెవెన్యూ అధికారులు ఖాతా నెంబర్ 123456 మీదుగా నమోదు చేసిన సంఘటన చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో నెలకొంది. ఇప్పటికే చిలమత్తూరు పంచాయతీ వ్యాప్తంగా వున్న కొంత మంది రైతులు తమ నమోదు కావాల్సిన అన్ సెటిల్‌మెంట్‌లోని సర్వే నెంబర్‌ను పరిశీలించగా లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరు రావడంతో తమకు కనీస సమాచారం లేకుండా హబ్ పేరున ఎందుకు చేర్చారు, మాకు హక్కు కలిగిన భూములను హబ్‌కు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నిస్తూ ఆయా గ్రామాల్లో సంబంధిత విషయంపై రచ్చబండ వద్ద చర్చలు మొదలయ్యాయి. రైతులు తమ భూముల్లో లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరును తీసివేసి రికార్డులు పరిశీలించి తమ భూముల్లో తమ పేర్లను 1-బిలోకి నమోదుకు పోరాటానికి సిద్ధమయ్యారు. దీనిపై రెవెన్యూ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచిచూద్దాం.

గురుపూర్ణిమ శుభాకాంక్షలు
హిందూపురం ప్రజలందరికీ శ్రీ దత్తాత్రేయుని ఆశీస్సులు లభించాలని కోరుకుంటూ శుభాకాంక్షలతో....
K.V.చలపతి
అధ్యక్షులు : శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ సేవాట్రస్ట్
BJP నాయకులు, హిందూపురం

గురుపూర్ణిమ శుభాకాంక్షలు
ప్రజలందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలతో...
K.సతీష్‌కుమార్
18 వార్డు టిడిపి కౌన్సిలర్, హిందూపురం

గురుపూర్ణిమ శుభాకాంక్షలు
ముద్దిరెడ్డిపల్లి హిందూపురం ప్రజలందరికీ గురుపూర్ణిమ శుభాకాంక్షలతో....
మంచాల మారుతి
టిడిపి నాయకులు, ముద్దిరెడ్డిపల్లి, హిందూపురం

మా అన్న బెదిరించారని ప్రచారం చేస్తారా..?

- ఒకసారి వారి సంభాషణ వినండి
- కళ్లకు ఏమైనా కట్టుకున్నావా.. లేదంటే ఏదైనా పెట్టుకున్నావా..?
- అర్హులైన అందరికీ ఇళ్లు, పట్టాలు ఇదే మా విధానం..!
- సునీత నువ్వు, నీ మొగుడు, మీ బతుకంతా కలిసి నియోజకవర్గానికి 5వేల ఇళ్లు ఇచ్చారా..? - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, జులై 2 ప్రభాతవార్త

మూడు రోజుల క్రితం మా అన్న తోపుదుర్తి చందు, టిడిపికి చెందిన దళిత కార్యకర్త, మా పార్టీకి చెందిన కురుబ నాగరాజు ముగ్గురు సెల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుకున్నారు. బి.యాలేరులో మా ప్రభుత్వంలో ఎస్సీలకు పట్టాలిచ్చారని టిడిపి కార్యకర్త మాట్లాడితే.. పట్టాలు ఇచ్చి ఉంటే ఇల్లు కూడా కట్టుకోవాలి లేదంటే పట్టా రద్దు అవుతుంది. మిమ్మల్ని మోసం చేశారని మా సోదరుడు చెప్పాడు. గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టా ఇస్తారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే చాలు పట్టా వస్తుందని మా సోదరుడుచెప్పాడు. ఈ సంభాషణలో ఎక్కడైనా పొరపాటు ఉందా.. దీన్ని వక్రీకరిస్తూ బెదిరించాడని ప్రచారం చేస్తారా.. తప్పుడుకూతలు మాట్లాడతారా..? కళ్లకుఏమైనా కట్టుకున్నావా లేదంటే ఏదైనా పెట్టుకున్నావా.. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బి.యాలేరులో 114 మందికి ఇళ్ల పట్టాలిచ్చాం. మరో 90 మందికి పట్టాలిచ్చేందుకు స్థలం ఉంది అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పట్టాలిస్తామని చెప్పాం. అదే మా ప్రభుత్వ విధానం. సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే చాలు అర్హత ఉన్నవారికి పట్టా మంజూరవుతుంది. దళితులకు కేటాయించిన ప్లాట్లను తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రద్దు చేయించి తమ వాళ్లకు ఇప్పించుకున్నారని చెబుతున్నారు. మా కుమ్మర, చాకలి, బోయ, కురుబలతోపాటు 54 మంది ఎస్సీలకు ఇచ్చాం. రెడ్లకు ఇద్దరికి మాత్రమే ఇచ్చాం. అన్ని కులాలను సమానంగా చూడాలి, పేదరికం అర్హత ఉంటే ఇవ్వాలన్నదే మా విధానం. కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామన్నారు. గ్రామంలో అర్హులైన అందరికీ పట్టాలివ్వాలని, స్థలం తక్కువ వస్తే రెండెకరాలు కొనుగోలు చేస్తాం అక్కడికి తక్కువ వస్తే ఆలమూరు లే అవుట్‌లో ఇస్తామని ప్రకటించామన్నారు. ఇక్కడ ఎటూ గెలవలేమని నిర్ణయించుకుని ధ్మవరం పరారైంది. చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనలో నాపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. నాలుగేళ్ల రెన్నెళ్లలో పరిటాల కుటుంబం ఏరోజూ ప్రజలకు అందుబాటులో లేదు. 25 ఏళ్ల పాటు ఆమె భర్త, ఆమె మంత్రి ఎమ్మెల్యేగా పని చేసినా ఇళ్ల నిర్మాణాన్ని దోపిడికి ఉపయోగించుకున్నారన్నారు. నసనకోట రెవెన్యూ గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జరిగిన దోపిడిలో రూ.1.90 కోట్లను రికవరీ చేశారు. ఇళ్లు కట్టకుండా విచ్చల విడిగా దోపిడీ చేశారన్నారు.

నగరంలో రూ.650 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం

- మా అభివృద్ధిని టిడిపి ఖాతాల్లోకి వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు
- ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ తెలుసు

భూమి పూజ కార్యక్రమంలో అనంత

అనంతపురం సిటీ, జులై 2 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నాలుగేళ్ల వైసీపీ పాలనలో రూ.650 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 2వ డివిజన్‌లో రూ.1.91 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. 5 ఏళ్ల టీడీపీ పాలనలో నగర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, తాము అధికారంలోకి వచ్చిన నాటికి నగరంలో ఎక్కడ చూసినా గుంతలమయమైన రోడ్లు, అస్తవ్యస్థంగా ఉన్న డ్రైనేజీలు ఉండేవన్నారు. తాము ఎన్నికల ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు తమ కాలనీల్లో రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేయాలని ఇంకేమీ వద్దని ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి రాగానే ఆయా సమస్యలు పరిష్కరిస్తామని తాము ఇచ్చిన హామీని ప్రజలు విస్వశించి అధికారం ఇచ్చారన్నారు. ప్రజా విశ్వాసాన్ని వమ్ము చేయకుండా నాలుగేళ్ల పాలనలో నగరంలోని ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులు, డ్రైనేజీల అభివృద్ధి చేపట్టి నగర రూపు రేఖలు మారుస్తున్నామన్నారు. నగరంలో ప్రతి డివిజన్‌లోనూ రూ.2కోట్లకు తగ్గకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా పేదలు నివశిస్తున్న ప్రాంతాల అభివృద్ధికి అత్యధజక ఆపధాన్యత ఇస్తున్నామన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన పాలకులు, నేడు తాము చేసిన అభివృద్ధిని వారి ఖాతాల్లోకి వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎవరి హయాంలో నగర అభివృద్ధి చెందిందో ప్రజలందరికీ తెలుసన్నారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి పదేపదే అవాస్తవాలను చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిడ్కో ఇళ్లకు టీడీపీ హయాంలో 10 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారని, నేడు తాము 90 శాతం పనులను పూర్తి చేశామని, బిల్లులు చెల్లింపే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో నగరమేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు నాగమణి, లక్ష్మిదేవి, లీలావతి, శ్రీదేవి, సంపంగి రామాంజినేయులు, తులసి, కమల్ భూషణ్, దేవి, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు తోపాటు డివిజన్ కన్వీనర్ రవి పాల్గొన్నారు.

ఏ కష్టం వచ్చిందో ఏమో ఆ తల్లికి..

చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న తల్లీ కూతుళ్లు

- కళ్లల్లో ఉంచుకోవాల్సిన చిన్నారులను నీటిపాలు చేసింది
- కన్నతల్లే కాటికి పంపింది
- వద్దమ్మా..వద్దమ్మా అంటూ కేకలు పెట్టినా కణికరం చూపని తల్లి

ముదిగుబ్బ, జులై 2 ప్రభాతవార్త

ఏ కష్టం వచ్చిందో ఏమో ఆ తల్లికి క్షణికావేశంలో తన ఇద్దరు కూతుళ్లను చెరువులో పడవేసి ఆమె ఆత్మహత్య చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. మండల కేంద్రంలోని స్థానిక టీచర్స్ కాలనీలో నివాసం వుంటున్న గంగిరెడ్డి భార్య సుకన్య (40), ఇద్దరు ఆడపిల్లలతో టైలర్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబకలహాల నేపథ్యంలో ఆ కుటుంబంలో ఆ తల్లికి ఏ కష్టం వచ్చిందో తెలియదుకానీ అభం శుభం తెలియని తన ఇద్దరు కూతుళ్లు దివ్య (7), చెష్మిత (5) ముదిగుబ్బ నుండి గుడ్డంపల్లితాండాకు వెళ్లే దారిలో ముదిగుబ్బ చెరువు వద్దకు తన ఇద్దరు కూతుళ్లను వెంట బెట్టుకుని పోయింది. అయితే ఆ చిన్నారులు అమ్మ ఎక్కడికి తీసుకెళుతుందో తెలియని చిన్నారులు అమ్మ చేయి పట్టుకుని ఆనందంగా వెళ్లారు. చెరువు వద్దకు వెళ్లగానే ఒక్క క్షణం ఆగి తన చిన్నకుమార్తె చెష్మితను ఎత్తి నీళ్లలో పడవేయడంతో వెంట వున్న మరో కుమార్తె దివ్య అమ్మా వద్దమ్మా వద్దమ్మా అంటూ అరుస్తుండగా ఆ చిన్నారిని నీటిలో పడవేసేందుకు ప్రయత్నించగా ఆ చిన్నారి అక్కడి నుండి పరుగు పెట్టింది. అయినా ఆ తల్లి గుండె బండ అయిందే ఏమో కానీ కన్న ప్రేమను మరచి పరుగు పెడుతున్న చిన్నారిని ఎత్తుకొచ్చి ఆ చిన్నారిని కూడా నీటిలో పడవేసి ఆ తల్లి ఆ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. దూకిన వెంటనే అక్కడ చేపలు పడుతున్న యువకులు పరుగున వెళ్లి నీటిలో మునిగిపోయిన చిన్నారులు ఇద్దరిని బయటకు తెచ్చారు. అయితే అప్పటికే చిన్నారులు ఇద్దరు మృత్యువాతపడ్డారు. తల్లి కోసం వెతకగా ఆమె కూడా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అమ్మ ఒడిలో ఎంతో ప్రేమగా జీవించాల్సిన చిన్నారులు ఇలా అర్ధాంతరంగా మరణించడం అందరిని కంటతడి పెట్టించింది. చిన్నారుల మృతదేహాలను చూసి అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు కంటతడి పెట్టి బోరున విలపించారు. ఎస్ఐ హేమంత్‌కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వైసిపి ఇన్‌చార్జ్‌గా నేనే ఉంటాను....ఉన్నాను

- క్యాడర్‌కు ఎంఎల్‌సి వాట్సాప్ సందేశం

హిందూపురం, జూలై 2 ప్రభాతవార్త

హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ పదవి మార్పు జరగనుందని కొంతకాలంగా జోరుగా ప్రచారం సాగుతున్న క్రమంలో దానిని ఖండిస్తూ ఎంఎల్‌సి ఇక్బాల్ పార్టీ క్యాడర్‌కు వాట్సాప్ ద్వారా ఆదివారం రాత్రి పంపిన తన వాయిస్ సందేశం ఇలా వుంది. కొద్ది రోజుల నుండి హిందూపురంలో వైసిపి కార్యకర్తలు గందరగోళంకు గురవుతున్నారు. అటువంటి వార్తలు నిరాధారం, ఇన్‌చార్జ్‌గా నేను వున్నాను, వుంటాను..పార్టీ బలోపేతానికి పనిచేసుకుంటూ ముందుకు వెళదామని సందేశం ఇచ్చారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం అట్టడుగుకు చేరింది

- మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు

సెల్ఫీ దిగుతున్న టీడీపీ నాయకులు , బస్సు యాత్రలో టీడీపీ నాయకులు

గార్లదిన్నె, జులై 2 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బస్సు యాత్ర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి రాష్ట్ర ప్రజానీకానికి తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టినటువంటి వెంటనే అమలయ్యే సంక్షేమ పథకాలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో బస్సు యాత్ర కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ మిగతా 4 లో

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దాం

- మానేపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని మానేపల్లిలో లేపాక్షి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రామాంజినేయులు ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హిందూపరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమానుల్లా, యూనుస్, జమీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మరియు వైసిపిల పరిపాలనలో దేశం, రాష్ట్ర ప్రజలు అధోగతి పాలై అభివృద్ధి కుంటుబడిందన్నారు. రైతులకు విద్యుత్ మీటర్లు బిగించుట, విద్యుత్ చార్జీలు పెంచుట, ప్రాపర్టీ ట్యాక్స్ పెంచి రాష్ట్రాన్ని దివాలా చేశారన్నారు. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసి, అణగారిన వర్గాల మీద, మైనార్టీలు, దళితుల పట్ల హేయమైన భౌతిక దాడులు చేసి దేశంలో అస్థిరత చేసిన బిజెపికి దేశాన్ని పాలించే అర్హతలేదన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోసం మొదటి సంతకం చేస్తారన్నారు. కర్ణాటక తరహాలో 500కు గ్యాస్ సిలిండర్, ఒక్కో ఇంటికి 6 వేల భృతి, చదువుకున్న నిరుద్యోగులకు నెలకు 3 వేలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు 6 లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేయడం, తదితర అనేక రకాల సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియచేశారు. అందరూ కలిసి ఐక్యమై కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. మానేపల్లి విద్యార్థులకు రామాంజినేయులు క్రికెట్ కిట్టు అందచేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి నాయకులు సద్రుల్ల, గంగాదరప్ప, అంకినప్ప, సంజీవప్ప, సుబాన్, తదితరులు పాల్గొన్నారు.

నడి రోడ్డుపై మహిళ ప్రసవం

కళ్యాణదుర్గం టౌన్, జులై 2 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం మౌఖికాపురం (ములకన్నకొట్టాల) గ్రామానికి చెందిన తస్లీమ్‌కి ఆదివారం ఉదయం పురిటి నొప్పులు వచ్చాయి. వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని 108 అంబులెన్స్‌కి సమాచారం ఇచ్చారు. అయితే సకాలంలో అంబులెన్స్ సిబ్బంది రాకపోవడంతో గ్రామంలోని బొలెరో వాహనం తీసుకుని బయల్దేరారు. అప్పటికే మహిళకు పురిటి నొప్పులు ఎక్కువ రావడంతో బట్వానపల్లి, పాలవాయి గ్రామాల మధ్య రోడ్డుపైనే ప్రసవం జరిగిపోయింది. తస్లీమ్ మడ బిడ్డకి జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. నడిరోడ్డుపై ప్రసవించిన మహిళను అటుగా వెల్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు బద్యానాయక్ చూసి వారు పడుతున్న ఇబ్బందిని గమనించి తన వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించారు. ఉపాధ్యాయుడికి తస్లీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సిరివరం మారెమ్మ దేవాలయంలో విశేష పూజలు

మారెమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించిన దృశ్యం, పూజల్లో పాల్గొన్న భక్తులు

లేపాక్షి, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని సిరివరం గ్రామంలోని మారెమ్మ దేవాలయంలో ఆదివారం గ్రామస్తులు విశేషంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారెమ్మ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించడం, అనంతరం మంగళహారతి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది ఆషాడమాసంలో వర్షాలు పుష్కలంగా కురవాలని పంటలు బాగా పండాలని సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా దంపతులు మృతి

మృతి చెందిన భార్య భర్తలు

బెలుగుప్ప, జులై 2 ప్రభాతవార్త

మండల పరిధిలో నక్కపల్లి గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడి ఈశ్వర్‌రెడ్డి (45), సువర్ణమ్మ(39) అనే భార్య భర్తలు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఆ గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. ట్రాక్టర్‌తో భార్య భర్తలు పొలం పనులకు ముగించుకుని తిరిగి వస్తుండగా ఎర్రవంక దగ్గర ట్రాక్టర్ బోల్తాపడి భార్య భర్తలు తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో గుర్తించిన వారు వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్లు వారిని పరిశీలించి మృతి చెందినట్లు బంధువులకు తెలిపారు. వీరికి ఒక కొడుకు పునిత్‌కుమార్‌రెడ్డి 7వ తరగతి చదువుతున్నాడు. కూతురు సుమన్‌శ్రీ 9వ తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు ఇద్దరు ఒకేరోజుమరణించడంతో వారు అనాథలుగా మిగిలారని బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన దాతలు

విరాళాలు అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల,జూలై 2,ప్రభాతవార్త: మండల పరిధిలోని వుట్టగుండ్లపల్లి పంచాయతీ గుంతపల్లి గ్రామంలో వెలసిర శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి గోరంట్ల మండలంలోని న్యూ మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత్రి లలితమ్మ తన వంతు సాయంగా ఆలయంలో క్యూలైన్ ఏర్పాటుకు రూ.1,01,016 రూపాయలను విరాళం,చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రబల్లి గ్రామానికి చెందిన జి.లనురాధ,శ్రీనివాసరెడ్డి దంపతులు తన వంతు సాయంగా 50 వేల రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఆర్చకులు సుధాకర్ స్వామి,మంజునాథ్ స్వామి,హరీష్ స్వామి విరిళధాతలు లలితమ్మ,అనురాధ, శ్రీనివాసరెడ్డిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు అందజేశారు. వారిని కమిటీ సభ్యులు పూలమాలలో ఘనంగ సన్మాణించారు.

నేడు ఎస్సీ,ఎస్టీ జేఎసి ఆధ్వర్యంలో నిరసన దీక్ష

కంబదూరు,జూలై 2,ప్రభాతవార్త: నేడు కంబదూరు మండల కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ జేఎసి దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్పందన అర్జీ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఎస్సీ,ఎస్టీ జేఎసి మండల అధ్యక్షుడు డాబా రమేష్ ఒక ప్రకటలో పేర్కొన్నారు.ఈ దీక్షకు ముఖ్య అతిథిగా జేఎసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి హాజరవుతున్నారు.స్పందన అర్జీధారులకు మద్దతుగా ఈ దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.స్పందన గ్రీవెన్స్‌లో సమస్యల పరిష్కారం కానివారు నిరసలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పెన్షనర్లకు మెరుగైన బ్యాంకింగ్ సేవలకు కృషి

- యోనోయాప్‌తో లావాదేవీలు కొనసాగించవచ్చు

పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్

రాయదుర్గం,జూలై 2,ప్రభాతవార్త: పెన్షనర్లకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కృషి చేస్తామని స్థానిక భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ మృత్యుంజయ తెలిపారు. లక్ష్మిబజాక్లోని ప్రభుత్వ పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు జూలై మాసంలో నిర్వహించుకోను సాధారణ సమావేశాని తనతో పాటు సాంకేతిక సిబ్బంది కూడా వస్తారు.ఆ సమావేశానికి తమ స్మార్ట్ ఫోన్,ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు.పెన్షనర్ల ఫోన్లో 'యోనో యాప్'ను డౌన్లోడ్ చేయించి దాని ద్వారా పెన్షనర్ల బ్యాంక్ ఖాతా లావాదేవీలు,స్థితిగతులు మెరుగుపరిచేందుకు వీలవుతుందన్నారు.ఈ సమావేశానికి పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రామాంజనేయులు,ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మృతి చెందిన దంపతుల బంధువులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, జులై 2 ప్రభాతవార్త

ఆదివారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఈశ్వర్‌రెడ్డి, సువర్ణమ్మల కుటుంబ సభ్యులను, కొడుకు, కూతురిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కొడుకు కూతురుకి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా ఆదుకుంటానని, ప్రభుత్వంతో దృష్టికి తీసుకెళ్లి మీకు అన్ని సౌఐకర్యాలుఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, నక్కలపల్లి భాస్కర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, అధిక సంఖ్యలో ప్రజలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గురు పౌర్ణమి

బెలుగుప్ప, జులై 2 ప్రభాతవార్త

మండల పరిధిలో నక్కపల్లి గ్రామంలో 8వ వార్షిక గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈకార్యక్రమానికి భజనపోటీలను ఏర్పాటు చేస్తామని 15 బహుమతులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన పోటీలలో పాల్గొనే వారు నక్కలపల్లి గ్రామప్రజలు తెలిపారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు గురిగాకుండా నగరపాలికె కైవశం చేసుకోవాలి

- బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి పరిశీలన

17వ వార్డులో ఖాళీగా ఉన్న 60 ఎకరాల భూమిని పరిశీలిస్తున్న దృశ్యం

బళ్లారి, జూలై02, ప్రభాతవార్త ; నగరంలోని 17వ వార్డులో ప్రభుత్వ స్థలంగా ఉండి భూకబ్జాదారులు కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్న సమాచారం తెలుసు కున్న స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి నగరపాలికె సిబ్బంది, అధికారులతో వెళ్లి సదరు స్థలాన్ని పరిశీలన జరిపారు. సుమారు 60 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమిని బళ్లారి మహానగరపాలికెకు స్వాధీనం చేసుకుని రక్షణ కల్పించాలన్నారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి స్థలాన్ని స్వచ్ఛత చేయాలని అధికారులకు సూచించారు. సదరు స్థలాన్ని కొందరు ప్రముఖవ్యక్తులు కబ్జాచేసేందుకు చూస్తున్నారని, ప్రయివేట్ వ్యక్తుల కు లీజు కింద ఇచ్చి తద్వారా అద్దె పొందేందుకు ప్రయత్నిస్తున్న సమాచారం తెలిసినఎమ్మెల్యే తక్షణమే స్థలం వద్దకు చేరుకుని అధికారులకు కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశారు. సదరు స్థలాన్ని జేసీబీలతో స్వచ్ఛపరిచి ఫెన్సింగ్ వేసి మొక్కలను నాటాలన్నారు. సామాజిక అటవీశాఖచే చెట్లు పెంచాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు కానీ, నగరపాలికెకు చెందిన స్థలాలు కానీ ఎక్కడైనా కబ్జాదారుల వశంలో ఉంటే తక్షణమే వాటిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని పాలికె అధికారులకు ఎమ్మెల్యే నారాభరత్‌రెడ్డి ఆదేశించారు.

ప్రభుత్వ హాస్టల్స్‌లో మెనూ పాటించని వార్డెన్‌లు

- మెనూ ప్రకారం ఆహారం అందక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

- నిధులు నొక్కేస్తున్న కొంత మంది వార్డెన్‌లు

- హాస్టల్స్‌ను పర్యవేక్షించని జిల్లా అధికారులు

కంబదూరు,జూలై 2,ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో కొంతమంది వార్డెన్‌లు విద్యార్థులకు అందించాల్సిన భోజనం మెనూను(జాబితా) పాటించడం లేదని హాస్టల్ విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.మెనూ ప్రకారం సరైన పౌష్టిక ఆహారం అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.ప్రభుత్వ భోజనం జాబితాను ప్రక్కదారి మల్లించి వార్డెన్లు విధులు నొక్కెస్తున్నట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి.జిల్లా అధికారులు హస్టల్స్‌ను పర్యవేక్షించకపోవడంతోనే ఈ తతాంగం జరుగుతుందని పలు ప్రజా సంఘాలు మండిపడుతు న్నాయి. విద్యార్థులకు క్రమంగా ఆహారాన్ని అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎదురు కోరుచున్నారు.

ప్రభుత్వ వసతి గృహం

వైభవంగా శ్రీరుక్మిణీపాండురంగస్వామి కళ్యాణం

ప్రత్యేక అలంకరణలో శ్రీరుక్మిణీపాండురంగస్వామి

హిందూపురం, జూలై 2 ప్రభాతవార్త

పట్టణంలోని పాండు రంగనగర్‌లో వెలసిన శ్రీరుక్మిణీపాండురంగస్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా కళ్యాణం వేడుకలు జరిగాయి. శ్రీభావసార క్షత్రియ సమాజం ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో స్వామివారి మూలవిరాట్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలంకరణలు జరిగాయి. తదుపరి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

స్వామివారి పల్లకి సేవ దృశ్యం

టూటౌన్ సిఐగా శ్రీనివాసులు

సిఐ శ్రీనివాసులు

హిందూపురం, జూలై 2 ప్రభాతవార్త

హిందూపురం టూటౌన్ పోలీసుస్టేషన్ సిఐగా వై.శ్రీనివాసులు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటేశ్వర్లు కర్నూల్ జిల్లాకు బదిలీ అయిన అనంతరం ఖాళీగా వున్న ఆ స్థానం భర్తీ అయింది. గతంలో రాయదుర్గం సిఐగా శ్రీనివాసులు పనిచేశారు.

స్వామీజీల సేవలో వైసిపి నాయకులు

స్వామీజీలతో నాయకులు

హిందూపురం, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని చౌలూరు గ్రామంలో మాజీ ఎంపిపి నంజుండరెడ్డి నివాసానికి ఆదివారం హరి హర మఠం వీంాది, వతి శ్రీ పోవూనంద స్వామి విచ్చేశారు. హిందూపురంకు చెందిన వైసిపి నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, గౌరిబిదనూరు మాజీ ఎమ్మెల్యే శివశంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు గ్రామానికి వెళ్లి స్వామీజీని దర్శించుకుని సన్మానం చేశారు.

సతి జ్ఞాపకార్థం అన్నదానం

భోజనం అందిస్తున్న సురేష్

హిందూపురం టౌన్, జూలై 2 ప్రభాతవార్త

దివంగత తన సతీమణి మంజుల జ్ఞాపకార్థం రెండవ వర్ధంతి పురస్కరించుకుని కొట్నూరుకు చెందిన నాయకులు సురేష్ ఆదివారం పలువురు పేదలు, వికలాంగులకు అన్నదానం చేశారు. గతంలో కూడా ఆయన తన భార్య స్మారకార్థం సేవా కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే.

విలేఖరిపై దాడిని ఖండించిన స్థానిక విలేకరులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు

విడపనకల్లు, జూలై 2 ప్రభాతవార్త

ఓ పత్రికా విలేఖరిపై దాడి చేసి కులం పేరుతో దూషించిన నిందితున్ని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించడంతో పాటు ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని స్థానిక జర్నలిస్టు యూనియన్, ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలపై వార్తలు వ్రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్న జర్నలిస్టులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివారం విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో గడపగడపకు కార్యక్రమం న్యూస్ కవరేజ్ చేయడానికి వెళ్లిన విడపనకల్లు ఓ పత్రికా విలేకరిపై అదే గ్రామానికి చెందిన కరెంటు తిమ్మప్ప కుమారుడు బిటి రాజు అనే వ్యక్తి దాడి చేసి గాయపరచడాన్ని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన రాజును తక్షణమే అరెస్ట్ చేసి ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా రిపోర్టర్లపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో దాడి జరగడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు సుంకన్న, జర్నలిస్టు యూనియన్ నాయకులు సాదిక్, రాజేష్, నాగరాజు, ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కేంగూరి ఎర్రిస్వామి, నియోజకవర్గం అధ్యక్షులు ఎల్లన్న, మడకశిర, రఘురాములు, తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు రిపోర్టర్‌పై దాడి కేసులో నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

-అరగంటలోపే నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టిన ఉరవకొండ రూరల్ సిఐ శేఖర్

విడపనకల్లు, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని పాల్తూరు గ్రామంలో ఆదివారం గడపగడపకు కార్యక్రమం న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన విలేఖరిపై దాడి జరిగిన సంఘటన జర్నలిస్టు భద్రత సమస్యను చర్చనీయాంశంచేసింది. ఒక వ్యక్తి కోపం, ఆగ్రహానికి ఆజ్యం పోశాడు. ఒక రిపోర్టర్‌పై భౌతికంగా దాడి చేశాడు. గతంలో తమ వారిపై పత్రికలో వార్తలు వ్రాశాడన్న నెపంతో ఈ హేయమైన చర్యకు పాల్పడ్డాడు. ఈ విషయంపై విడపనకల్లు మండలం ఓ పత్రికా విలేకరిపై పాల్తూరు గ్రామానికి చెందిన కరెంటు తిమ్మప్ప కుమారుడు రాజు అకారణంగా దూషిస్తూ దాడికి దిగి తీవ్రంగా గాయపరిచాడు. దీనిపై ప్రత్యక్ష సాక్షులు, బాధిత రిపోర్టర్ ఇచ్చిన ఫిర్యాదు అందుకున్న సిఐ శేఖర్, కూడేరు ఎస్ఐ సత్యనారాయణ స్పందించి రంగంలోకి దిగి దాడి చేసిన వ్యక్తిని అరగంటలోపు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. జర్నలిస్టుపై జరిగిన దాడిపై వెంటనే స్పందించి దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసిన ఉరవకొండ రూరల్ సిఐ శేఖర్, కూడేరు ఎస్ఐ సత్యనారాయణకు జర్నలిస్టు సంఘం నేతలు, ప్రజా సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.

నేడుబెంగళూరుకు రాష్ట్రపతి రాక

- గిరిజన మహిళలతో సంవాదం - నేడు గిరిజన మహిళలతో రాష్ట్రపతి భేటీకి ఏర్పాట్లు సిద్ధం..... మంత్రి బి.నాగేంద్ర

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

జిల్లా మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, జూలై02, ప్రభాతవార్త ;

భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము సోమవారంనాడు కర్ణాటక పర్యటనకు రానున్నారు. రాష్ట్రపతి రాక కోసం ఇప్పటికే అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో విశేష దుర్బర గిరిజన సముదాయాల అభివృద్ధికై కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు, చామరాజనగర్, కొడగు, ఉడిపి, దక్షిణ కన్నడ జిల్లాలలో ఉన్న గిరిజనతెగకు చెందిన మహిళలతో వారు సాధించిన సాధనల గురించి సంవాద కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి, యువజనసేవలు, క్రీడాశాఖ మంత్రి, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. బెంగళూరులోని రాజభవన్ బ్యాంక్వెట్ హాలులో సోమవారం సాయంత్రం 7 గంటల నుంచి 7;30 గంటల వరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గిరిజన మహిళామణులతో సంవాద కార్యక్రమంలో పాల్గొని వారి సంప్రదాయం, ఆచార వ్యవహారాలు, జీవనవిధానం, ప్రకృతి, పరిసరాలు కాపాడేతీరు గురించి రాష్ట్రపతి తెలుసుకుంటారని మంత్రి నాగేంద్ర తెలిపారు. ఇదొక విశిష్ట కార్యక్రమం అని, స్వయంగా రాష్ట్రపతి కర్ణాటకలోని గిరిజనులతో మమేకమై వారితో ఇష్టపూర్వకంగా కలిసిమెలిసి సమాలోచనలు జరుపుతారని, కర్ణాటక గిరిజన ప్రజలకు ఇదొక సువర్ణావకాశమని తెలిపారు. ఇదే సందర్భంలో కర్ణాటక రాష్ట్ర గిరిజన పరిశోధన సంస్థ నుంచి పలు విశేషతలను రాష్ట్రపతికి వివరిస్తారని, జేనుకురుబ, కొరగ సమాజానికి చెందిన కొందరిని కూడా ఈ రాష్ట్రపతితో జరిగే చర్చాగోష్ఠిలో పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం అతి దుర్బర సముదాయాలైన జేనుకురుబ, కొరగ సమాజానికి చెందిన సుమారు 50,870 మంది ఉన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర యోజనలతో ఎస్టీవర్గాల సంక్షేమశాఖ అనేక యోజనలు రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రపతితో సంవాద కార్యక్రమంలో గుండ్లుపేట దేశీపుర కాలనీ సిద్ధమ్మ, పుట్టమ్మ, మద్దూరు కాలనీ గోవింద, మైసూరు హెచ్.డికోట బసమ్మ, రాజేష్, అయ్యప్ప, భైర, సి.భాస్కర్, పుట్టబసవయ్య, జె.పి.పార్వతి, సుమ, రాజప్ప, సచిన్, హిరియాపట్టణ జయమ్మ, లక్ష్మి, జానకమ్మ, బసవన్న, బసప్ప, విజయ్ తదితరులను రాష్ట్రపతితో భేటీకి ఎంపిక చేసినట్లు మంత్రి బి.నాగేంద్ర తెలిపారు.

తేదేపా కార్యకర్త మద్దన్న మృతికి నివాళులు అర్పించిన గుండుమల

నివాళులు అర్పిస్తున్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, జులై 2 ప్రభాతవార్త :

మండల పరిధిలోని తాళికెర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మద్దన్నకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి నివాళులు అర్పించారు. గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మద్దన్న మరణించాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆరోజు హాజరు కాలేకపోయిన గుండుమల తిప్పేస్వామి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొని మద్దన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కరియన్న, జయన్న, డిసి రమేష్, మంజునాథ, తదితరులు పాల్గొన్నారు.

మోరుబాగిలు గ్రామంలో వైద్య శిభిరం

వైద్య శిభిరానికి హాజరైన రోగులు

గుడిబండ, జులై 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోరుబాగిల్ గ్రామంలో ఆదివారం హిమాలయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 200 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ క్రమంలో డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మోరుబాగిలు గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు కార్యక్రమానికి స్థానిక సర్పంచు తిప్పేస్వామి అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉబెద్, పిఆర్‌ఓలు మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరజనపల్లిలో ఎలుగుబంటి సంచారం

-బెంబేలెత్తుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు

ఎలుగుబంటి సంచరిస్తున్న దృశ్యం

గుడిబండ, జులై 2 ప్రభాతవార్త

మండలంలో ఇటీవల చిరుతలు, ఎలుగుబంట్లు సంచారం చేస్తున్నాయి. వన్య ప్రాణులకు అలవాటు లేనిమండల ప్రజలు వాటిని చూస్తూనే వణికిపోతున్నారు. కొన్ని నెలల క్రితం గుడిబండ మండల కేంద్రంలో చిరుత పుల్లి సంచరించింది. తాళ్లకెర గ్రామంలో కొన్ని మేకలు, గొర్రెలు మందపై దాడి చేసి చంపేసేంతవరకూ అటవీ అధికారులు స్పందించలేదు. తదనంతరం స్పందించిన అటవీ అధికారులు చిరుతపులి బెడదను తప్పించారు. ఆదివారం వీరజ్జనపల్లి గ్రామంలో పట్ట పగలే ఎలుగుబంట్లు సంచరించడంతో గ్రామ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పొలాల్లో పనులకు, ఉపాధిహామీ పనులకు వెళ్లే వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వన్య ప్రాణుల బెడదను తప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీ సత్యసాయి నీటి సరఫరాకు నిధులు కేటాయించలేమని ఆదేశాలు ఇవ్వడం దారుణం

బుక్కరాయసముద్రం జూలై 2 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి నీటి సరఫరా పథకంనకు ప్రభుత్వం బకాయిలు ఇవ్వకపోవడం,నిధులు కేటాయించలేమని ఆదేశాలు జారిచేయడం విడ్డూరంగా ఉందని శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్ట్ డైరెక్టర్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఉపేంద్ర ఆరోపించారు.ఈ సందర్భంగ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలకు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలు అందజేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సత్యసాయి వారు తాగునీటికి ఇబ్బందులను చూపి ప్రజల దాహం తీర్చడానికి బృహత్తర నీటి పథకం జిల్లా వ్యాప్తంగ నిర్మించి ప్రజలకు సురక్షితమైన నీటిని సరఫరా చేసే వ్యవస్థను ఏర్పాటు చేసిన విష యం తెలిసిందే.ఈ పథకం 1997 సంవత్సరం లోనే రాష్ట్ర ప్రభుత్వనికి అప్పగించినది.ఈ పథకం ప్రజలందరికి ఆదర్శమైనది.జూన్ 27వతేదిన రాష్ట్ర స్థాయి అదికారుల నుండి శ్రీ సత్యసాయి బోర్డుకు బకాయి బిల్లుల గురించి అడగవద్దని,ఉత్తర ప్రత్యుత్తరములు జరపవద్దని స్థానికంగానే నిదులు సమకూర్చుకొని పథకాన్ని నడపాలన్నారు.నిదులు కేటాయించకపోతే శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు నిలిచి పోయే అవకాశలు ఉన్నాయన్నారు. ఇప్పటికే 100 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు.ఇందులో గత 25 సంవత్సరాల నుండి 600ల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు.నిదులు కేటాయించక పోతే రోడ్డున పడాల్సి వస్తుంన్నారు.ఇప్పటికైన ప్రజా ప్రతినిదులు ప్రభుత్వ అదికారులతో మాట్లడి నిదులు కేటాయించే విదంగా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆంజనేయులు, రాము, వైస్ చైర్మన్ రాఘవేంద్రచారి,జగన్, మారితి,రవీంద్ర, నాగభూషణం పాల్గొన్నారు.

వ్యాపార ప్రయోజనాలే కాదు సమాజసేవ కూడా ముఖ్యమే

- అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్

రక్తదానం చేస్తున్న అర్బన్ బ్యాంకు మహిళా ఉద్యోగులు

రక్తదానం చేస్తున్న బ్యాంకు సిబ్బంది

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 2 ప్రభాతవార్త

అర్బన్ బ్యాంకు వ్యాపార ప్రయోజనాలే కాకుండా సమాజ సేవలో కూడా ఎల్లప్పుడూ ముందుంటుందని అనంతపురం కో- ఆపరేటీవ్ అర్బన్‌బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం అర్బన్‌బ్యాంకు ప్రధాన కార్యాల యం ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఇం దులో పెద్దఎత్తున బ్యాంకు సిబ్బంది, పాలకవర్గం సభ్యులు, ఖాతా దారులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ అనంతపురం అర్బన్ బ్యాంకు వ్యాపార లావాదేవీలే కాకుండా సమాజ సేవలో కూడా అనంత ప్రజలకు ఎల్లప్పుడూ ముందుం టుందని అనంత ప్రజలకు సహాయ పడాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 155 మంది సభ్యులు రక్తదానం చేయడం జరిగిందన్నారు. వారందరికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని భవిష్యత్తులో కూడా అర్బన్ బ్యాంకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని కలుపుకుని బ్యాంకు అభివృద్ధి బాటలో నడు స్తుందని ఆయన తెలిపారు. మహిళా సిబ్బంది సైతం రక్తదా నం చేయడం అందరిని ఆశ్చర్య పరిచిందని, ప్ర స్తుత పరిస్థితుల్లో రక్త కొరత ఏర్పడి తలసే మియా, రోడ్డు ప్రమాద బాధితుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని అర్బన్ బ్యాంకు పాల కవర్గం, ఉద్యోగ స్తుల ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్‌క్రాస్ సహకారం తో విజ యవ ంతం చేయడం జరిగిందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చై ర్మన్ల కృష్ణకుమార్, రమణయ్య, డైరెక్టర్లు రామా ంజనేయులు, గోల్డ్‌బాష, రోళ్ల భాస్కర్, మని, చింతా భాస్కర్, సుంకర రమే ష్, వేంకటాద్రి, ఖాతా దారు లు, బ్యాంకు సిబ్బంది, రిటైర్డ్ డిసిఒ పుల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

సీనియారిటీ లిస్టులను అసంబద్ధాలను తొలగించాలి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

జిఆర్-2 హెచ్ఎంలు, స్టూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్‌లో భాగ ంగా సీనియా రిటీ లిస్టులలో అన్ విల్లింగ్ ఇచ్చిన వ్యక్తుల పేర్లు తొలగించాలి. పదోన్నతులలో రిజర్వేషన్ వర్గాల వారికి వచ్చు పోస్టుల విషయంలో అడిక్వసిని పాటించి అందరికీ న్యాయం చే యాలని కోరడం జరిగింది. డిఇఓను కలిసిన వారిలో ఎస్ఎఎ ఎపి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పి.శివశంకర్, జి.లింగమూర్తి, రాష్ట్ర ట్రెజరర్ ఇ.గోవిందప్ప, రాష్ట్ర కార్యదర్శి బి.రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో దండు శ్రీనివాసులు

కార్యకర్తలతో దండు శ్రీనివాసులు

శింగనమల, జులై 2 ప్రభాతవార్త

నియోజకవర్గంలో గార్లదిన్నె మండల కేంద్రంలో బస్సు యా త్రకు శింగనమల మండలం నుం చి తెలుగు యువత రాష్ట్ర అది,కార ప్రతినిధి దండు శ్రీనివా సులు పెద్ద ఎత్తున తన అనుచరు లతో తరలి వెళ్లారు.

కౌన్సిలింగ్ ద్వారా ఖాళీ సీట్లు భర్తీ

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ఎంపిసి, బైపిసి, గ్రూపులలో బాలబాలికలకు, సీఈసీ హెచ్ఇసి, ఎంఈసీ గ్రూపులలో బాలికలకు మిగిలి ఉన్న సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ఏపిఎస్‌డబ్ల్యూఆర్ విద్యాలయాల సమన్వయకర్త ఎ.మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఈ నెల 4న నార్పల మండలంలోని బి.పప్పూరు కళాశాలలో బాలురకు, 5న కురుగుంట కళాశాలలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా, పదవ తరగతి రెగ్యులర్‌గా పాస్ అయిన విద్యార్థులకు మాత్రమే కౌన్సిలింగ్‌కి అర్హులన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఫోన్‌కి సమాచారము అందిన విద్యార్థులు ఆధార్, కుల ఆదాయ దృవీకరణ పత్రా లు, పదో తరగతి మార్కుల జాబితా, ఇంటర్ నెట్ ర్యాంక్ కార్డు జిరాక్స్ కాపీలతో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని కోరారు. 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో పాసైన విద్యార్తులు, అర్హులు కాదన్నారు.

3న కెజిబివి ఉద్యోగాలకు నైపుణ్య పరీక్ష

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపునరం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ప్రిన్సిపాల్, సిఆర్‌టి, పోస్టులు భర్తీ కోసం దరఖాస్తు చేసుకుని 1:3 నిష్పత్తిలో నైపుణ్య పరీక్షకు ఎంపికైన అభ్యర్థులకు సిఆర్‌డి ఇంగ్లీష్ 39 మంది, సిఆర్‌టి హిందీ 15 మంది, సిఆర్‌టి మ్యాథ్స్ 42 మంది, సిఆర్‌టి బయలాజికల్ సైన్స్ 21 మంది, ప్రిన్సిపాల్ 39 మంది అభ్యర్థులకు ఈ నెల 3న ఉదయం 10 గంటలకు నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో నైపుణ్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు డీఈఓ, ఏపిసి ఎం.సాయిరామ్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులకు ఫోన్‌కాల్, వాట్సాప్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. విద్యార్హతలు, కుల దృవీకరణ పత్రాలు, ఇతర సర్టిపికెట్లు ఒరిజినల్ తీసుకొని నైపుణ్య పరీక్షకు హాజరు కావాలన్నారు. నిర్ణీత సమయానికి హ్యాజరు కాని అభ్యర్థులు అనర్హులుగా ప్రకటిస్తామని తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ బుక్కరాయసముద్రం మండలం శాఖ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం, బదిలీపై బుక్కరాయసముద్రం మండలానికి వచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు స్వాగత సుమాంజలి కార్యక్రమంప్రభుత్వ జూనియర్ కళాశాల, అనంతపురంలో మండల అధ్యక్షులు కె.విశ్వనాథ్ అధ్యక్షులు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసిహులు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎస్.రఘురామిరెడ్డి, గౌరవాధ్యక్షులు డి.ప్రభాకర్ హాజరై ప్రసంగిస్తూ దాదాపుగా 52 మందికి వీడ్కోలు సన్మానం, 20 మందికి స్వాగత సుమాంజలి చేయడం చాలా గొప్ప విషయమని ఇలాంటి కార్యక్రమాల వల్లఉపాధ్యాయులు సంఘటితమయ్యేందుకు సహకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు అనంతయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు రమణ, జిల్లా నాయకులు నరేష్, నార్పల మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు, దాదాపు 100 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆ డివిజన్ పరిధిలోని ఎస్సీ హాస్టల్స్ తనిఖీ ఆగమేఘాలపై వెళ్ళిన ఇన్‌ఛార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో

విద్యార్థులతో మాట్లా డుతున్న ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో

అనంతపురం న్యూటౌన్, జూలై 2 ప్రభాతవార్త

గత నెల రోజులుగా కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని ఎస్సీ హాస్టల్స్ పర్యవేక్షణను గాలికి వది లేయడంపై ఈనెల 2న వార్త దిన~పత్రికలో ఆ డివిజన్ పరిధి లోని ఎస్సీ హాస్టల్స్ పర్యవేక్షణ గాలికి ...! అనే శీర్షికతో కథనం ప్రచురి తం అయింది. ఈ కథనానికి ఈ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. కళ్యాణదుర్గం నూతన ఏఎస్ డబ్ల్యూవో హైపా లీవోలో ఉండటంతో అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవో దామోద ర్‌రెడ్డికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్ గత నెల 30న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో ఆదివారం ఉదయం కళ్యాణ దు ర్గంకు వెళ్ళి ఆ పట్టణంలోని ఆరు ఎస్సీ హాస్టల్స్‌ను తనిఖీ చేశారు. మె నూ, విద్యార్థుల హాజరు, తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులతో సమావేశ మైయ్యారు. వార్డెన్లు, వర్కర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

కరవుల పల్లి తాండా గ్రామంలో పంచాయతీ స్థలాన్ని కాపాడండి

- తహశీల్దార్‌ను విన్నవించురున్న ప్రజలు

గోరంట్ల,జూలై 2,ప్రభాతవార్త: మండల పరిధిలోని కరవులపల్లి తాండా గ్రామంలో నివాస గృహల మధ్య చింత చేట్లు ఉన్నాయి.ఆ చింత చేట్ల మధ్య స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వ ఉద్యోగి అయిన పంచాయతీ సర్పంచ్ భర్త గ్రామస్తులకు తెలియకుండా గత పది రోజుల క్రితం మండల తహశీల్దార్,సచివాలయ వీఆర్వో మరియు సచివాలయ సర్వేయర్‌తో కలసి చింత చేట్ట మధ్య ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో కొలతలు వేసి వెళ్ళారని.ఈ విషయంపై జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలసి తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంయుక్తంగా మాటాకలడుతూ మా తాండా గ్రామంలో 1986వ సంవత్సరంలో ఇంటి స్థలాల కోసం గ్రామానికి సంబంధించిన నివాసుల దగ్గర నుండి ప్రభుత్వం వారు భూమిని కోనుగోలు చేశారని,భూ యజమానులకు నష్టపరిహారం కూడా ఇవ్వడం జరిగిందని,ఈ స్థలంలో ఇండ్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం ప్రకాలరం ఇండ్ల స్థలాలను మంజురు చేయడం జరిగిందని,ఆస్థలాలలో ఇండ్లు కట్టుకోని జీవనం కోనసాగిస్తున్నారని,ఆ స్థలంలోని అదే గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగిగా రిటైర్డ్ అయి హైదరాబాదులో నివాసముటుంన్న జగదీష్ నాయక్ తల్లి ముద్దీబాయి పేరు మీద కూడా మూడు సెంట్ల స్థలం మంజూరైంది.అయితే ఆమె ఆ స్థలాన్ని అమ్ముకోవడం జరిగింది.అమ రావతిలో రాష్ట్ర సచివాలయంలో మార్కెట్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేయుచున్న లక్ష్మిబాయి, భర్త జగదీష్ నాయక్ మా తాండా గ్రామ ప్రజలకు తెలియక్కుఆ పంచాయతీకి సంబంధించిన చింత చెట్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలానికి సూమారు సంవత్సరం క్రిందటే స్థానిక తహశీల్దార్ మరియు మండల పల్లి వీఆర్వో సునీల్ నాయక్‌తో కలసి అక్రమంగా డి పట్టా మ్జుఊరు చేయించుకున్నారని,ఆ స్థలంలో దాదాపు 40 సంవత్సరాల నుండి చింత చెట్లు నుంచి ప్చఆయతీకి ఆదాయం వస్తుందని,జగదీష్ నాయక్ పట్టా చేయించుకున్న విషయం దెలియగానే గ్రామస్తులందరూ మే నెల 25 వ తేదిన జిల్లా కలెక్టర్‌కు ఆర్జీ ఇచ్చామని తెలిపారు.

సమస్యకు సులువైన పరిష్కార మార్గం ఉన్నా.. పరిష్కారం చూపని డిడి..!

- గొడవ పడిన విద్యార్థులను అక్కడే పెట్టి వార్డెన్‌లను బదిలీ చేసిన వైనం

- ఇది అనంతపురం జిల్లా బిసి వెల్ఫేర్ డిడి తీరు



వార్డెన్లను డిప్యూటేషన్‌పై బదిలీ చేసిన ఉత్తర్వులు

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ సమస్య పరిష్కారం కోసం అనేక మార్గాలు వెతుకు తుంటారు. కానీ సమస్య పరిష్కారం కోసం సులువైన మార్గం ఉన్న ప్పటికీ ఆ డిడి మాత్రము ఆ మార్గం వైపు వెళ్లకుండా మరో మార్గం వైపు వెళల్లం ఆ శాఖలో దుమారం రేపుతోంది. ఇద్దరు వార్డన్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికీ పైగా వారిని డిప్యూటేషన్‌పై ఇతర హాస్టల్స్‌కు బదిలీ చేయడం కాస్త వివాదంగా మారింది. అనంతపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న ఒక భవనంలో బిసి బాలికల కళాశాల అనంతపురం అర్బన్ రూరల్ హాస్టల్‌తోపాటు ప్రీ మెట్రిక్ హాస్టల్ కూడా ఉంది. రెండు హాస్టల్స్‌ను వార్డెన్ సుజాత, మరొక హాస్టల్‌ను వార్డెన్ ఆదిలక్ష్మి పర్యవేక్షణ చేస్తున్నారు. ఆ ఇద్దరు వార్డెన్ల మధ్య గత కొన్ని రోజులుగా అంతర్గతంగా విబేధాలు నడుస్తున్నాయి. ఒకసారి ఇద్దరికీ నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఆ విబేధాలు అంతర్గతంగా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా అదే హాస్టల్స్‌లోని ఇద్దరు విద్యార్థులు గొడవ పడడం జరిగింది. ఒక విద్యార్థిని పోలీ సు స్టేషన్‌కు వెళ్లడం జరిగింది. మరొక విద్యార్థిని బంధువులు హాస్టల్ లోపలికి వచ్చి గొడవ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని హాస్టల్‌కు వచ్చి అక్కడ జరిగిన గొడవను తెలుసుకుని సర్ది చెప్పడం జరిగింది. ఆ మరుసటి రోజు ఆ శాఖ డిడి కుష్బూ కొఠారి ఆ హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులతోనూ, వార్డెన్లతోనూ, వర్కర్లుతోనూ మాట్లాడి సమస్యను తెలుసుకుని అందరికీ వార్నింగ్ ఇవ్వడం జరిగింది. అయితే ఈ సమస్యకు ఒక హాస్టల్‌ను మరొక చోటుకు తరలిస్తే పరిష్కారం అవుతుందని పలువురు వార్డెన్లు, విద్యార్థి సంఘాలతోపాటు పాత్రికేయులు కూడా డిడి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మరొక చోటుకు వెళ్లడానికి ఒక వార్డెన్ సిద్దపడి బిల్డింగ్‌ను కూడా చూసుకుంది. అయితే అప్పటి వరకు ఒక హాస్టల్‌ని మరొక చోటుకు తరలిస్తామని డిడి చెబుతూనే ఉన్నారు. ఈ విషయాన్ని డిడి జిల్లా కలెక్టర్‌కి తెలియజేయకపోవడం గమనార్హం. ఒక హాస్టల్‌ని మరొక చోటకు తరలించకపోగా.. అక్కడ పని చేస్తున్న ఇద్దరు వార్డెన్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి ఒక వార్డెన్ ఆదిలక్ష్మిని బుక్కరాయ సముద్రంకు, మరొక వార్డెన్ సుజాతను అనంతపురం నెంబర్ 2 హాస్టల్‌కు డిప్యూటేషన్‌పై బదిలీ జిల్లా కలెక్టర్‌తో ఉత్తర్వులు జారీ చేయించడం జరిగింది. ఆ రెండు హాస్టల్స్‌లో పని చేస్తున్న వార్డెన్లను వీరి స్థానంలోకి డిప్యూటేషన్‌పై బదిలీ చేయడం జరిగింది. అయితే డిప్యూటేషన్ ఆర్డర్లను ఆ నలుగురు వార్డెన్లు ఆదివారం ఉదయం చూసి షాక్‌కు గురయ్యారు. సమస్య పరిష్కారం కోసం సులువైన మార్గం ఉన్నప్పటికీ.. డిడి ఆ మార్గం వైపు వెళ్లకుండా మరొక వర్గం వైపు వెళ్లి నలుగురు వార్డెన్‌లను డిప్యూటేషన్‌పై బదిలీ చేయడం ఆ శాఖలో కాస్త దుమారం రేపుతుంది. సమస్య పరిష్కారం కోసం సులువైన మార్గం ఉన్నప్పటికీ ఆ సులువైన మార్గం వైపు వెళ్లకుండా మరొక మార్గంలో వెళ్లడంతో డిడి పైన పలువురు వార్డెన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఇద్దరు వార్డెన్లను బదిలీ చేసినంత మాత్రాన సమస్య పరిస్కారం అవుతుందా..? గొడవ పడిన విద్యార్థులు అక్కడే చదువు కుం టున్నారు. భవిష్యత్తులో కూడా పలు రకాల సమస్యలు ఎదురు అయ్యే అవకాశ: ఉంది. కాబట్టి ఆ శాఖ డిడి తన వైఖరిని మార్చుకుని మూ డు హాస్టల్స్ ఉన్న చోట ఒక హాస్టల్‌ను మరొక చోటుకు తరలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అలాగే ఇద్దరు వార్డెన్ల డిప్యూటేషన్లను రద్దు చేసి యధాస్థానంలో కొనసాగించాలని పలు విద్యార్థి సంఘాలతోపాటు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

నగరంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు

వైద్యపరీక్షలు నిర్వహిఎస్తున్న దృశ్యం

పాల్గొన్న బహుద్దీన్ మసీదు ముతవల్లీ ఫరీదుద్దీన్, అభివృద్ధి కమిటీ సభ్యులు

అనంతపురం కల్చరల్, జూలై 2 ప్రభాతవార్త

ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందించదగ్గ విషయమని బహుద్దీన్ మసీదు ముతవల్లీ ఫరీదుద్దీన్, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని రెండవ రోడ్డు మసీదు ఆవరణంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ నేతృత్వంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలకు సవేరా అక్రమ్, డాక్టర్ నాగరాజు వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచితంగా జిఆర్‌బిఎస్, బిపి, ఈసీజీ 2 డి ఎకో పరీక్షలను నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి నాయంత్రం 4 గంటల వరకూ నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో కుల మతాలకు అతీతంగా సుమారు 200 మందికి పైగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ప్రజలు పాల్గొని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీదు సెక్రటరీ పర్వేజ్, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, హసన్ రజ, హబీబ్, అబ్దుల్ సమీ, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం నేతలు

రాప్తాడు, జులై 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆదివారం ప్రచారకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రైతు సంఘం నాయకులు ఆర్.రవీంద్ర, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శిలు ఎం.చలపతి, వెంకట్‌నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయల సాగు సాయం చేయాలని ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయలు రుణభ్యారంతో ఉన్నారని అందుకే రైతులకు అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేయాలని న్నారు. 50 సంవత్సరాల పైబడిన రైతులకు కౌలు రైతులకు ప్రతి నెలా 50వేల రూపాయలు పింఛన్ రూపంలో అందించాలని, దేశంలో ఆత్మహత్యల్లోమన రాష్ట్రం మూడో స్థానంలో ఉందని వీరిలో పేద రైతులు కౌలు రైతులే ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని వారన్నారు. అదే విధంగా వ్యవసాయ విద్యుత్‌మోటార్లకు మీటర్లు బిగించాలని ఆదోలచనలు ఉపసంహరించుకోవాలని ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజు, ఎస్.బాషా, కాటమయ్య, ఆదినారాయణ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురు డిస్ట్రాక్ క్రికెట్ అసోసియేషన్ మహిళా ఎంపికలు

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

క్రీడాకారుల ప్రతిభను తిలకిస్తున్న దృశ్యం

ఎంపిక చేసిన క్రీడాకారుల (బాలికలు) దృశ్యం

అన ంతపుర ం,క్లాక్‌టవర్ జూలై 2,ప్రభాతవార్త: అనంతపురంలోని అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో ఏడిసిఏ ఉమెన్ అండర్-15,అండర్-19 మరియు సీనీయర్ మహిళా జట్ల ఎంపికలను నిర్వహించామని తెలియజేశారు. అనంతపురంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 74 మంది క్రీడాకాఆ రులు(బాలికలు) ఎంపికలకు హాజరయ్యారు.సెలక్షన్ కమిటీ లతాదేవి, మంజుల,గౌసియా బేగం. ధనలక్ష్మి, మహిళా క్రికెట్ కోచ్ శర్మాస్ వలి క్రీడాకా రుల ప్రతిభను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి క్రీడాకారులతో మాట్లాడుతూ ఏడిసిఏ మరియు ఆర్డీటీ కలసి ఉమెన్ ప్లేయర్స్ డెవలప్‌మెంట్ కోసం పనిచేస్తున్నారని,ఇటీవల అనూష అనంత పురం నుండి అండర్-23 భరత జట్టుకు ప్రాతినిధ్యం వహించిందని, అమె ను స్ఫూర్తిగా తీసుకొని అనంతపురం జిల్లా నుండి ఉన్నత స్థాయి క్రికెట్ ఆడిం దని చెప్పారు.కోచ్‌ల సహాయంతో ఆర్డిటీ స్టేడియంలోని సౌకర్యలను ఉప యోగించుకోండి,సెలక్టర్లు ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తారు మరి యు వారికి ప్రిపరేషన్ కోసం కఠినంగా శిక్షణ ఇస్తారు.ఏడిసిఏ కోశాధి కారా షబ్బర్ అహ్మద్ క్రీడాకారులతో మాట్లాడుతూ క్రీడాకారులందరికీ అత్యు త్తమ సౌకర్యాలు కల్పిస్తున్నామని,ఉన్నత స్థాయికి వినియోగిస్తున్నామని వివరి ంచారు.ఈ కార్యక్రమంలో ఏడిసిఏ మాజీ ఉపాధ్యక్షుడు ఎస్. ఎత్. ఎన్.ప్ర సాద్,కోచ్‌లు ఆర్.కుమార్,పి.మహేశ్వర్ ,రాజశేఖర్,బిందు మాధవి తదిత రు లు ఎంపికలకు హాజరయ్యారు.సెలక్టర్లు లతాదేవి,మంజుల, గౌసియా, ధన లక్ష్మి మరియు శర్మాస్ వలి ఆటగాళ్ల ప్రదర్శనను గమనించారు. వీరికి జూలై 5వ తేది నుండి 9వ తేది వరకు ఎంపిక మ్యాచ్‌లకు పిలుస్తారు అన్నారు.

ఏపిటిఎఫ్ ఉద్యమ సారథి సింగరాజు రామకృష్ణయ్యకు ఘన నివాళి

-ఏపిటిఎఫ్ నాయకులు

మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

ఉద్యమ రథసారథి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా ఏపిటిఎఫ్‌శాఖ జిల్లా అధ్యక్షుడురాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు హాజరై ప్రసంగిస్తూ నేడు ఉపాధ్యాయులు అందుకుటున్న అన్ని సదుపాయాలు నాట్ ఎపిటిఎఫ్ ఉద్యమ నేత రథసారథి శ్రీ సింగరాజు, రామకృష్ణయ్య నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ పోరాడి జైలుకు సైతం వెళ్లి సాధించిన ఫలాలని అడుతున్నామని అలాంటి నిస్వార్థ ఉద్యమ నాయకులు మనందరికి మార్గదర్శకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ఎస్.రఘురామిరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు డి.ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్; జిల్లాప్రదాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్; జిల్లా సబ్ కమిటీ మెంబర్లు రాష్ట్ర కౌన్సిలర్లు సర్దార్ వలి, రమణ సుభద్ర అంజలి, సతీష్, వనప్ప, చిదంబర

04ATP02_04ATP02.qxd 02-07-2023 PM 10:57 Page 1

ముగిసిన కంచి రెడ్డి ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్

- టోర్నీ విజేత బుక్కరాయ సముద్రం - విజేతలకు బహుమతిని ప్రధానం చేసిన జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

విజేతలతో జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

శింగనమల, జులై 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో భారీ ఎత్తున నిర్వ హించిన కంచి రెడ్డి క్రికెట్‌టోర్నమెంట్ ఆదివారం ముగి సింది. ఫైనల్‌లో టోర్నీ విజేతగా బుక్కరాయ సముద్రం రూ. 250 16, రెండో బహుమతి వెంకటాపురం 15016, మూడవ బ హుమతి రోటరీ పురం 10016లు గెలుపొందారు. విజేతలకు జిల్లా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ బహుమతులు అందించా రు. బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీ ష్‌కుమార్ యాదవ్, వైఎస్ఆర్‌సిపి నాయకులు తరిమెల రంగా రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, కంచిరెడ్డి ఫౌం డేషన్ వ్యవస్థాపకులు కరుణాకర్ ెండ్డి, వైసీపీ మండల కన్వీనర్ నగేష్, ఆం ధ్రప్రదేశ్ క్రికెట్ అసోషియేషన్ మెంబర్ రాజమోహన్‌రెడ్డి, సప్తగిరిరెడ్డి, అడి షనల్ పిపి కె.రమణారెడ్డి, ఆర్గనైజర్లు రమేష్, మారుతి, గిరిరాజు, మల్లి, మాధవ, రవి, బాలు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరలో వైభవంగా గురు పౌర్ణిమ వేడుకలు

- సాయి సన్నిధిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

శ్రీ షిర్డిసాయిబాబా సన్నిధిలోని వేడుకల దృశ్యాలు

మడకశిర టౌన్, జులై 2 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలో వెలసిన శ్రీ షిర్డిసాయిబాబా సన్నిధిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు భక్తి ప్రపత్తులతో పరిడ విల్లాయి. గత దశాబ్దన్నర కాలంగా గురు, పౌర్ణిమ వేడుకలు ఈ సన్నిధిలో నయనానందకరంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆషాఢ శుద్ధి చతుర్థశి నాడు సామూహిక షిర్డిసాయి సత్య వ్రతములు, సత్యనా రాయణ వ్రతములు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీరంగం శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించారు.

ఈ వ్రతము ఆచరించడానికి విశేష సంఖ్యలోదంపతులు పాల్గొన్నారు. మధ్యాహ్నం వెండి పల్లకిలో శార్దూల వాహనదారుడై సాయి బాబా ఉత్సవ మూర్తిని పట్టణ పుర వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహిం చారు. ఈ ఊరేగింపులో ముందు భాగంలో అశ్వములు తదనంతరం కర్ణాటక రాష్ట్రం రాంనగర్‌కు చెందిన గురువు గోవిందరాజు ఆధ్వర్యంలో చిన్నారులు, పాల బియ్యం స్విగ్గి నృత్యంతో, అదే క్రమంలో నిరంజన్ మూర్తి వీర గాసే నృత్యం, చేస్తూ ఉంటే సాయినాధుని గ్రామోత్సవం ఆనంద దాయకంగా కన్నుల పండువగా జరిగిం ది. మరోవైపు ఉత్సవం ముందు వైయన్ హొస కోట, పావగడకు చెందిన తాళ్లపాక అన్నవ ాచార్య సంకీర్తన మహిళల భక్త బృందం మడకశిరకు చెందిన షిర్డి సాయి సంకీర్తన మహిళల భక్త బృందం, శ్రీపావన సాయి సంకీర్తన బృందంతోపాటు కల్లుమర్రి, బుల్లస ముద్రం, చేపులేటి భజన మండ లి బృందం, ఉత్సవానికి ముందు కదులు తూ సాయి నామస్మరణలతో సాయి భక్తి గీతాలతో చేపట్టిన గ్రామోత్సవం మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో వివిధ వాయిద్యాల నడుమ భక్తి ప్రవత్తులతోసాయి సన్నిధి నుంచి వాల్మీకి సర్కిల్ వరకు గ్రామోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులో గోపి, రమేష్, బద్రి, సన్నిరప్ప, ప్రభాకర్‌రె డ్డి, నాగిరెడ్డి, డాక్టర్ శినవ్న, టీచర్ గోపాలన్న తదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలకు నిరసన

- పల్లె వెలుగు బస్సులో ప్రయాణించి నిరసన తెలిసిన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ఆర్టిసి బస్సులో ప్రయాణించి నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 2 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాల ప్రజ లపై పెంచిన ఏపిఎస్ఆర్‌టిసి బస్ చార్జీలను పెంచడంపై తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చిన తర్వాత 8 సార్లు ఆర్టిసి చార్జీలను పెంచి పేద మ ధ్య తరగతి బడుగు బలహీన వర్గాలపై భారం వేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. చార్జీల పెంపునకు నిరసనగా ఆదివారం అనంత పు రం నుంచి పామిడి వరకు పల్లె వెలుగు బస్సులో ప్రయాణించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతోపాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ శివ బాల టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, బంగి నాగ తెలుగు మహిళలు, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఏపి రైతుసంఘం నియోజకవర్గం కార్యదర్శిగా రామాంజినేయులుయాదవ్

రామాంజినేయులుయాదవ్

గుంతకల్లు టౌన్,
జూలై 2 ప్రభాతవార్త

ఏపి రైతు సంఘం నియోజక వర్గం కార్యదర్శిగా జి.కొట్టాలకు చెందిన రామాంజినేయులుయాదవ్ ఎంపికయ్యారు. ఆదివారం మండ లంలోని జి.కొట్టాల గ్రామంలో జరిగిన ఏపి రైతు సంఘం నియోజ కవర్గ స్థాయి సమావేశంలో పార్టీ అధినాయకత్వం ఆయనను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రామాం జినేయులుయాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధి లోని రైతుల సమస్యలపై ఉద్యమిసా మన్నారు. ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామ ని ఆయన పేర్కొన్నారు. తనకు బాధ్యతలు అప్పచెప్పిన పార్టీ నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులకు బాబా సమాధి తాకే భాగ్యం

- రెండేళ్ళ తరువాత అనుగ్రహం

బాబా మహాసమాధిని స్పృశించి దర్శించుకుంటున్న భక్తులు

పుట్టపర్తి, జులై 02, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని తాకేందుకు భక్తులకు అనుమతినిచ్చారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపం నందు ఆదివారం నుండి సాయి భక్తులకు సమాధి సర్వదర్శన భాగ్యం, స్పృశించే అవకాశం కల్పించారు. కరోనా కారణంగా గతరెండేళ్ళుగా మహాసమాధిని తాకే అనుమతిని నిషేధించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉండే దేశవిదేశీ భక్తులు తమ ఆరాధ్య దైవంగా బాబా మహాస మాధిని స్పృశించి దివ్యానుభూతిని పొంది పరవశించి పోతూ ఉంటారు. అటువంటి మహాద్భాగ్యాన్ని రెండేళ్ళ తరువాత కల్పించడం పట్ల భక్తులు ఆనంద పరవశులయ్యారు. పవిత్ర గురుపౌర్ణమి పర్వదినాన ఈ సదవకాశాన్ని ప్రారంభించడం పట్ల భక్తులు మిక్కిలి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

యువగళం పాదయాత్రలో పాల్గొన్న బండారు శ్రావణి శ్రీ

యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

గార్లదిన్నె, జులై 2 ప్రభాతవార్త

సింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్‌ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న 144వ రోజు యువగళం పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్‌కు సంఘీభావం తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని పరిస్థితులపై చర్చించారు.

కనుమరుగవుతున్న విజయనగర సామ్రాజ్య వైభవం

- విజయనగర సామ్రాజ్య కాలంలో తిమ్మాపురంలో లక్ష్మినరసింహ స్వామి ఆలయం నిర్మాణం - హంపిలోని నిర్మాణ శైలిని పోలి ఉన్న ఈ ఆలయంలోని మండపాలు - అధికారుల పర్యవేక్షణ కరువడంతో అభివృద్ధికి నోచుకోని ఆలయం - ఆలయాల చరిత్రను ప్రచారం చేయడంలో ప్రభుత్వం శాఖల విఫలం

- చరిత్ర కలిగిన ఆలయాలను గాలికి వదిలేసి..ఆదాయం వచ్చే ఆలయాలపై దేవోదయా,పురావస్తు శాఖ ఆధికారుల దృష్టి - ఈ ఆలయం వైపు కన్నెత్తి చూడనీ దేవోదయ శాఖ అధికారులు

తిమ్మాపురం గ్రామంలోని లక్ష్మినరసింహ స్వామి ఆలయం దృశ్యాలు

కంబదూరు,జూలై 2,ప్రభాతవార్త: రాయలసీమలోని అనంతపురం జిల్లాను రాయలేలిన రతనాల సీమగా చరి త్రకారులు పిలుస్తుంటారు.క్రీస్తు శకం 1509 సంవత్సరం మధ్యకాలంలో జిల్లాలోని పెనుకొండ,కుందిర్పి ,కంబదూరు ప్రాంతాలను విజయనగర సామ్రాజ్యం రాజులైన శ్రీకృష్ణదేవ రాయులు పరిపాలించి ఈ ప్రాంతంలో అనేక ఆలయాల నిర్మాణం చేపట్టారు. అలాంటి ఆలయాల్లో కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలోని ఒక కొండపై వెలసిన లక్ష్మినర సింహ స్వామి ఆలయం కూడ ఒకటని చేప్పవచ్చు.విజయనగర రాజులు ఎక్కువుగా ఎత్తైన కొండ ప్రాంతాల్లో రాతి కట్టడాలతో దేవాలయాలను నిర్మించేవారని చరిత్ర తెలుపుతుంది. తిమ్మా పురం లోని లక్ష్మినరసింహ స్వామి ఆలయాన్ని కూడా గ్రామానికి నైరుతి దిశలో అప్పటి రాజులు నిర్మాణం చేపట్టారు.ఈ ఆలయంలోకి ప్రవేశించగానే ఎత్తైన ప్రకారాలు,ధ్వజ స్థంభం,ముఖ మండపం భక్తులకు దర్శనమిస్తాయి. విజయ నగర రాజులు వాస్తు శిల్పాలని శిలా శాసనాల ద్వారా చెప్పవచ్చు.ఈ ఆలయంలోని రాతి గోడలపై చెక్కిన పాయు,మొసలి, చేప వంటి చిత్రాలు మిజయ నగర పరిపాలన కాలన్ని చూచిస్తుంటాయని చరిత్ర కారులు చెబుతుంటారు.ప్రధానంగా ఆలయం వెలుపుల ఉన్న మండ పాలు హంపి లోని నిర్మాణ శైలిని పోలి ఉంటాయి.ఇక ఆలయం పై కప్పు భాగాన ఉన్న శిఖరం విజయ నగర రాజుల సామ్రాజ్య వైభవానికి దిక్సూచిగా కనిపిస్తూ ఉంటుంది. మరి ముఖ్యంగా గర్భాలయంలో ఉన్న లక్ష్మినరసింహ స్వామి విగ్రహం 200 వందల సంవత్సరాల క్రితం ధ్వసం కావడంతో కొన్ని సంవ త్సరాల క్రితం ఆలయంలో నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు చేస్తు న్నట్లు తిమ్మాపురం గ్రామస్తులు తెలుపుతున్నారు.ఆలయ శిఖరం కాలనూ క్రమంగా శిథిలావస్థకు చేరుకోవడంతో కళా హీనంగా మారుతుంది. ఇప్పటికి ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ ఆలయ అభివృద్ధి గూర్చి పట్టించు కునే నాథుడే కరువయ్యారనీ ప్రజలు విమర్శిస్తు న్నారు.స్వామి వారి దర్శనం కోసం వచ్చే పర్యాటకులు సరైన సౌకర్యాలు లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తే భక్తుల కోరికలు నెరవ ేరుతాయని ఇక్కడ ప్రగాఢ విశ్వాసం.ఇంతటి ఘన చరిత్ర ఆలయం పురావస్తు శాఖ అధికారులు,దేవోదయ శాఖ ఆధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అభివృ ద్ధికి నోచుకోవడం లేదని పర్యాటకులు,భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చరిత్ర కలిగిన ఆలయాలను గాలికి వదిలేసి ఆదాయం వచ్చే ఆలయాలపైనే సంబంధిత శాఖ అధికారులు దృష్టి తెడుతున్నారని ప్రజలు మండిపడుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తిమ్మాపురం లక్ష్మినరసింహ స్వామి ఆలయ అధివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టీడీపీ నేతల భవిష్యత్తుకే గ్యారెంటీ లేదు..

- పొత్తుల కోసం పాకులాడుతున్నారు..- వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

సమావేశంలో మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

అనంతపురం సిటీ, జులై 2 ప్రభాతవార్త

టీడీపీ నేతలు వారి భవిష్యత్తుపై వారికే నమ్మకం లేక పొత్తుల కోసం పాకులాడుతున్నారని, ఇక రాష్ట్ర ప్రజలకు ఏమి భవిష్యత్తు ఇస్తారని వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య విమర్శించారు. జల్లా వైకాపా కార్లా యంలో ఆదివారం ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, అనుబ ంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, శ్రీదేవి, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఎగ్గుల శ్రీనివాసులుతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతలా భావించి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. టీడీపీ నేతలు 2014లో ఇచ్చిన హామీలను అధజకారంలోకి రాగానే వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోను కూడా మాయం చేశారన్నారు. తిరిగి ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత సమయ ంలో మరోమారు బూటకపు హామీలను ఇచ్చి అధికారంలోకి రావాలని పగటి కలలు కంటున్నారన్నారు. టీడీపీ నేతల మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాటా డుతూ.. ఐదేళ్ల టీడీపీ పాలనలో నగర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన చరిత్ర ప్రభాకర్ చౌదరిది అన్నారు. నేడు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి హయాంలో రూ.650 కోట్లతో నగర రూపురేఖలు మార్చేలా అభి వృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే ఓర్వలేక పదేపదే ప్రెస్ మీట్‌లు పెడుతూ తానే అభివృద్ధి చేశానని చెప్పుకుంటు న్నారన్నారు. ప్రతి ప్రెస్ మీట్‌లోనూ ప్రభాకర్ చౌదరి డ్రస్ మారుతోందని తప్పా స్క్రిప్ట్ మారడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడైనా టీడీపీ నేతలు అసత్య ప్రచారాలు మాను కోవాలని వారు సూచించారు. అదే విధంగా మాల్యవంతం మంజుళ ఉమ్మడి మ ధన్‌మోహ న్‌రెడ్డి, శ్రీదేవిలు కూడా టీడీపీ నాయకులు వైఖరిని తప్పు పట్టారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో 175 నియోజకవర్గాల్లో వైసీపీ విజయం చేస్తుందని పేర్కొన్నారు.

అవ్వా తాతాలు సీఎం జగనన్నను ఆశీర్వదించండి

- ప్రతి నెల నిద్ర లేవక ముందే ఫించన్

సంక్షేమ క్యాలెండర్‌ను అందిస్తున్న విప్ కాపు

కణేకల్లు,జూలై 2,ప్రభాతవార్త: ప్రతి గ్రామంలో,ప్రతి నెల ఫించన్ దారులకు సూర్యోదయానికి ముందే తలుపులు తట్టి పింఛన్ అందించి అవ్వ తాతాలను,వితంతువులను,విభిన్న ప్రతిభావంతులతో పాటు దీర్ఘకాలిక వ్యా ధులతో భాదపడే వారికి పింఛన్ అందిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కోరారు.మండల పరిధిలోని బేణేకల్లు గ్రామపంచాయతీలోని సీతారామ్ నగర క్యాంప్,బిదురుకోంతం గ్రామములో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం ఆయన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘనంగా సన్మాణి ంచి,స్వాగతం పలికారు.ప్రతి ఒక్కరికి మేలు చేయాలన్నా సంకల్పంతో నవర త్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రతిష్మాకంగా ప్రవేశ పెట్టి వాటిని అవినీ తి రహితంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందివచారు.ప్రజా సంక్షేమానికి పేద్ద పీట వేసి ప్రభుత్వంగా జగనన్న సర్కర్ సంక్షేమ ప్రభుత్వం గా ముద్ర వేసుకోంది.తండ్రి ఆశయాలను నెరవేర్చడం కోసం సదలని సంకల్పంతో ముందుకు సాగుతూ రాష్ట్రా న్ని అభివృద్ధి పథంలో ప యనింప చేస్తున్నారు. స క్షే మ బాహుట అన్ని సామా జిక వర్గా లకు,అన్ని రంగా లకు ప్రము ఖమైన ప్రధా న్యత కల్పించారు. సామా జిక మహా విప్లవం తీసు కోచ్చి దేశ సామాజిక న్యా య చరిత్రలోనే అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ ఎదుగు దలకు తోడ్పాటును అందిం చారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్క అబ్ధిదారుడు సంతోషం వ్యర్తం చేస్తుండడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

వృద్ధురాలికి పథకాల గురించి తెలియజేస్తున్న ఎమ్మెల్యే శంకర నారాయణ

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

రొద్దం,జూలై 2,ప్రభాతవార్త: మండల పరిధిలోని గౌరాజపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మె ల్యేకు గ్రామ ప్రజలు పూల వర్షం కురిపించారు.జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ,అభ్ధిదారులు ఎక్కడ చూసిన సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామంలో ఎస్సీ,బీసీ కాలనీ పాత ఊర్లో తిరుగుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల గురి ంచి తెలియజేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ఎమైన సమ్యలు ఎమ్మెల్యే దృష్టికి వస్తే అక్కడికి అక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యలను పకిష్కరించాలని అధికారులకు హుకుం జారి చేశారు.ముఖ్య మంత్రి జగన్మొహన్‌రెడ్డి కుల మతాలకు పార్టీలకు అతితంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేదల సంక్షేమం కోసం గతంలో ఎన్నడు లేని విధంగ జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పాం దర్శకంగా అమలు చేశారని,ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించు కోవాలికపన అవసరం ఉంద న్నారు.ఈ మధ్యనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేశారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యే శంకర్ అన్నకు వీధివీధిన పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా పేలుస్తూ డప్పులు వాయించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం అట్టడుగుకు చేరింది

(మొదటి పేజీ తరువాయి) ఇన్‌చార్జ్‌లు, జిల్లా పరనిశీలకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా శింగనమల నియోజకవర్గం పరిధిలోని గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామం నుంచి బస్సు యాత్ర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టగా ఈ సబ్సు యాత్ర కార్యక్రమానికి అనంతపురం జిల్లా అన్ని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, జిల్లా స్థాయి నాయకులు పాల్గొని ఆరు సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రజానీకానికి ప్రయోజనం చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అందులో భాగంగానే కొన్ని అభివృద్ధి పనులు ప్రభుత్వం మారిన వెంటనే ముఖ్యమంత్రి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లకపోవడంతో పాటు ఉన్నటువంటి అభివృద్ధి పనులను మద్యలోనే తుంగలో తొక్కి వేయడం జరుగుతోందని వచ్చినటువంటి జిల్లా నేతలు మాజీ మంత్రి పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, బికె.పార్థసారథిలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ముంటి మడుగు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, అనంతపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇల్లూరు రామాంజినేయులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మొహిద్దీన్, మండల కన్వీనర్ పాండు గేట్ కృష్ణారెడ్డి, వడ్లరాము, ఇల్లూరు సుంక, వడ్డెర సాధికారిత జిల్లా అధ్యక్షుడు వడ్డే వన్నూర్, టిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి డాబా జగదీష్, పాలడెయిరీ అశోక్, కణంపల్లి హరిప్రసాద్‌రెడ్డి, మదమంచి శ్రీధర్‌నాయుడు, ప్రవీణ్‌కుమార్ గౌడ్, క్లస్టర్ అంజి, సుధాకర్‌రెడ్డి, ఇల్లూరు నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.